అక్షర టైమ్

# 10 ఏళ్లుగా ఎదురుచూపు నీలా రెడ్డి పల్లి గ్రామానికి రోడ్డు కావాలి

**ప్రభుత్వాలు మారాయి.. కానీ గతుకులు మారలేదు**

**ప్రభుత్వాలు మారాయి.. రోడ్డు మాత్రం మారలేదు**





**బుక్కరాయసముద్రం,జులై13.అక్షర టైమ్స్:-** బుక్కరాయసముద్రం మండలం నీలా రెడ్డి పల్లి గ్రామ ప్రజలు గత 10 ఏళ్లుగా రోడ్డు కోసం ఎదురుచూస్తున్నారు. 900 పైచిలుకు ఓటర్లు, 400 కుటుంబాలు, సుమారు 2000 జనాభా కలిగిన ఈ గ్రామం చీ౨ 544ఐ హైవే నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో ఉంది. 20 సంవత్సరాల క్రితం వేసిన తారు రోడ్డు ఇప్పుడు పూర్తిగా శిథిలమై 10 ఏళ్లుగా గతుకుల మయంగా మారింది.

**రైతుల ఆవేదన:**

ఈ గ్రామం వ్యవసాయం, పాడి పశువులపై ఆధారపడి బతుకుతోంది. అరటి, మొక్కజొన్న, వేరుశెనగ, వరి ప్రధాన పంటలు. కానీ రవాణా సౌకర్యం లేకపోవడంతో పండించిన పంటలను మార్కెట్‌కు తరలించడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ గ్రామం మీదుగా వెంకటాపురం, చెన్నంపల్లి, నార్పల గ్రామాలకు రాకపోకలు సాగుతాయి. అయినా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యేకత ఉన్నా నిర్లక్ష్యం:**

ఈ గ్రామానికి ఒక ప్రత్యేకత కూడా ఉంది. రెండు ప్రధాన పార్టీల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రులు ఈ గ్రామానికి వచ్చారు. వారి విగ్రహాలు కూడా గ్రామంలో ఉన్నాయి. అయినా గ్రామ అభివృద్ధి మాత్రం కరువైంది.గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు వినతులు ఇచ్చినా ఫలితం లేదు. ప్రభుత్వం మారింది, పాలకులు మారారు. ఈసారైనా రోడ్డు బాగుపడుతుందని ఆశించిన గ్రామస్తులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పినట్టు "అసలే చీకటి దారంతా గతుకులమయం, చేతిలో చిన్న దీపం" అన్నట్టుగా ఉందని గ్రామస్తులు చెప్తున్నారు. దయచేసి ఇప్పటికైనా మా పైన దయవుంచి మా ఊరికి రోడ్డు వేయండి అంటూ ప్రస్తుత పాలకులకు నీలా రెడ్డి పల్లి ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

# అదుపు తప్పిన హెచ్‌ఎంఎస్ బస్సు తృటిలో తప్పిన భారీ ప్రమాదం

**45 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు నలుగురికి స్వల్ప గాయాలు**



**గుడిబండ,జూలై13.అక్షర టైమ్స్:-** గుడిబండ మండల కేంద్రంలోని చెరువు కట్ట క్రింద రోడ్డుపై హెచ్‌ఎంఎస్ బస్సు అదుపు తప్పడంతో తృటిలో భారీ ప్రమాదం తప్పింది. బస్సులో సుమారు 45 మంది ప్రయాణికులు ఉండగా, ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.క్షతగాత్రులకు అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించినట్లు తోటి ప్రయాణికులు తెలిపారు.ఈ ఘటనతో బస్సులోని ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ప్రయాణికులు, స్థానిక ప్రజలు ఆరోపించారు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరపాలని స్థానికులు కోరుతున్నారు.

# భారతనాట్య కళాకారిణి కృతికాకు ఘన సన్మానం



**ఉరవకొండ,జులై13.అక్షర టైమ్స్:-** రాకెట్ల గ్రామానికి చెందిన ముత్తులూరి అశోక్ కుమార్ మేనకోడలు కృతికా ఇటీవల కర్ణాటకలోని చిక్కబళ్లాపుర కన్నడ భవన్‌లో నిర్వహించిన అరంగేట్రం కార్యక్రమంలో భారతనాట్య శాస్త్రీయ నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి ప్రశంసలు అందుకుంది. అమెరికా నుంచి స్వదేశానికి వచ్చిన ఆమె ప్రతిభను గుర్తిస్తూ సోమవారం రాకెట్ల గ్రామంలోని ముత్తులూరి అశోక్ కుమార్ నివాసంలో గ్రామ పెద్దలు, యువత, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, కృతికా సాధించిన విజయం గ్రామానికే గర్వకారణమని పేర్కొన్నారు. భారతనాట్య రంగంలో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమెకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువతతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతకల్ నియోజవర్గంలో మొల్ల మాంబ విగ్రహం ధ్వంసం పై ఫిర్యాదు చేసిన కుమ్మరి శాలి వాహన సంఘం నాయకులు



**గుంతకల్,జూలై13.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి :** గుంతకల్ పట్టణం నందు గల అజంత సర్కిల్లో మెయిన్ రోడ్ లో గల ఇటీవలే ఆవిష్కరించిన మొల్ల మాంబ విగ్రహం క్రింద భాగం గ్రానైట్ బండలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహం క్రింది భాగం గ్రానైట్ బండలను పగలగొట్టారు ఈ ఘటనపై తక్షణమే విగ్రహం వద్ద గ్రానైట్ బండలను పగలగొట్టిన వ్యక్తులను చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి శ్రీనివాసులు మరియు వన్ టౌన్ సి ఏ మనోహర్ కు ఫిర్యాదు చేసిన కుమ్మరి శాలి వాహన సంఘం నాయకులు సోమవారం ఉదయం ఫిర్యాదు చేశారు డీఎస్పీ మరియు సిఏ మనోహర్ తక్షణమే స్పందించి వారిని త్వరలోనే నిందితులను పట్టుకొని చట్టానికి పట్టిస్తామని కుమ్మరి శాలి వాహన సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలి వాహన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానంకు 10,016 విరాళం

**మగ్గల కోటర్సకు చెందిన చౌడప్ప ఈశ్వరయ్య 10,016 విరాళం అందించారు**



**నల్లచెరువు,జులై13.అక్షర టైమ్స్:-** నల్లచెరువు మండలం నల్లచెరువు కేంద్రంలో జెండా వేపమాను సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి గుడి నిర్మాణానికి మగ్గాల కోటర్స్ చెందిన చౌడప్ప ఈశ్వరయ్య 10,016 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు కమిటీ సభ్యులు మాట్లాడుతూ గుడి నిర్మాణానికి ఇంకా చాలా ఖర్చు అవుతుందినీ ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ఆలయ నిర్మాణం కొరకు ముందుకొచ్చి విరాళం రూపంలో సహకరించాలని కోరారు

# రాయలచెరువు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక




**యాడికి,జులై13.అక్షర టైమ్స్:-** మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లయన్స్ క్లబ్ నూతన కార్య వర్గ సభ్యులను సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లయనిస్టిక్ ఝుఎ మొదటి రోజు నుండి జులై 1 నుండి జూన్ 30 పదవులు చేపడతారు. అందులో భాగంగా ప్రెసిడెంట్ గా సానిక భాస్కర్ రెడ్డి, సెక్రటరీ గా బాసుపల్లి శేషనందరెడ్డి, ట్రెజరర్ గా నిదానదు రామకృష్ణ నో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. 2025-2026 లయనిస్టిక్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ శెట్టి, సెక్రటరీ రామనాథ్, ట్రెజరర్ అల్లా బకాష్ చేసిన సేవలకు సన్మానిచడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ క్లబ్ ను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ లో కొత్త సభ్యులు కూడా చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్, సత్యనారాయణ, కుల శేఖర నాయుడు, భీమలింగప్ప,ఎల్ఐసి ప్రసాద్, ఇస్మాయిల్, రవికుమార్ రెడ్డి, చల్లా సూర్యనారాయణ, శిలా రాజశేఖర్, జయరాం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్ బాబు, కత్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడి వినూత్న నిరసన



**యాడికి,జులై13.అక్షర టైమ్స్:-** యాడికి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి ఎంపీడీవో కార్యాలయం ఎదుట అర్ధ నగ్నంగా నిరసన చేపట్టాడు.ఉద్దేశపూర్వకంగానే కూలీలకు ఉపాధి పనులు కల్పించకుండా చేసిన ఎంపీడీవో, ఏపీవోలే తనను డీ గ్రేడ్ లో పడేలా చేసి తనను విధుల నుంచి తప్పించేలా చేశారని, స్థానిక నాయకులతో కలిసి తన కుటుంబాన్ని రోడ్డున పడేలా చేశారని ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు, దళిత సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆవేదన వ్యక్తం చేశాడు.


# కేబుల్ దొంగల ఆటకట్టించిన పోలీసులు ఇద్దరి అరెస్టు

**400 మీటర్ల కేబుల్ వైరు, రెండు స్టార్టర్లు స్వాధీనం**




**మడకశిర,జూలై13.అక్షర టైమ్స్:-** పుట్టపర్తి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మడకశిర రూరల్ సీఐ పర్యవేక్షణలో అగలి ఎస్ఐ జి. రంగడు యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు ఇద్దరు కేబుల్ దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 400 మీటర్ల కేబుల్ వైరు, రెండు స్టార్టర్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం, అగలి మండలంలోని కదిరేపల్లి, ఇరిగేపల్లి గొల్లహట్టి, అగలి గ్రామాల్లో రాత్రి వేళల్లో కేబుల్ వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న కర్ణాటక రాష్ట్రం శిర తాలూకా మూగనహల్లి గ్రామానికి చెందిన సురేష్, అగలి మండలం కదిరేపల్లి గ్రామానికి చెందిన గురుమూర్తిని జూలై 13న ఇరిగేపల్లి గ్రామ శివారులోని మైరాడ్ ప్లాన్ సంస్థకు చెందిన పాడుబడిన భవనం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుంచి సుమారు 400 మీటర్ల కేబుల్ వైరు, రెండు స్టార్టర్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ సుమారు రూ.1 లక్ష ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో అగలి పోలీస్ స్టేషన్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైస్సార్సీపీ యువ నేత సీబీ.మంజునాథ్ రెడ్డి



**గుంతకల్,జూలై13.అక్షర టైమ్స్ ప్రతినిధి గుమ్మనూరు హరి :** కర్నూల్ జిల్లా ఏమిగనూర్ నియోజకవర్గం దేవందిన్నె గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సిబి.మంజునాథ్ రెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు సిబి.జానకిరామిరెడ్డి అనంతరం దేవందిన్నె గ్రామం మాజీ సర్పంచ్ రంగయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించి తొందరగా ఆయన కోలుకోవాలని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు చేయించారు ఆయన ఆరోగ్యం గా తొందరగా కోలుకోవాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# డయల్-100, శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు పోలీసుల అవగాహన






**ఉరవకొండ,జులై13.అక్షర టైమ్స్:-** పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎస్ఐ జనార్ధన్ నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, రోడ్డు భద్రతా నియమాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో డయల్--100 సేవలను ఎలా వినియోగించుకోవాలి, మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ ఉపయోగాలు ఏమిటి, ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన

# పాక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహన



**పెద్దవడుగూరు,జులై13.అక్షర టైమ్స్:-** మండల కేంద్రంలోని పెద్దవడుగూరు కేజీబీవీ పాఠశాల లో విద్యార్థులకు ఫోక్సో చట్టంపై ఎస్సై రాఘవేంద్రప్ప అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, 18ఏళ్ల లోపు వయసు గల పిల్లల పై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని తెలి పారు బాలికలు వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అసభ్య ప్రవర్తనను తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. మైనర్లపై లైంగిక వేధింపుల నివారణకు ఫోక్సో చట్టం, దాని కింద కఠిన శిక్షలు తప్పనిసరి అని అన్నారు కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు రాముడు గురు ప్రసాద్ ఎస్ఓ ఉష ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు అమూల్య ఎంపిక కళాశాలలో నగదు ప్రోత్సాహం అందజేత




**గుంతకల్,జులై13.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి :** గుంతకల్ పట్టణం నందు గల ఈనెల15 నుంచి 21 వరకు వైజాగ్ లో నిర్వహించే సౌత్ జోన్ అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థిని బి. అమూల్య ఎంపికయ్యారు. చిత్తూరులో నిర్వహించిన అండర్ 19 క్రికెట్ పోటీల్లో విజయం సాధించి వైజాగ్ లో నిర్వహించే సౌత్ జోన్ అండర్ 19 క్రికెట్ పోటీలకు ఎంపికయింది. ఈ సందర్భంగా శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కేసీ.హరి 5000 రూపాయల నగదు ప్రోత్సాహాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు క్రీడాకారినికి నగదు ప్రోత్సాహాన్ని అందజేసి, అభినందించారు. మెరుగైన ఆట తీరును ప్రదర్శించి సౌత్ జోన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేగుల సురేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ మహబూబ్ బాషా, అధ్యాపకులు తమ్మినేని వెంకటరమణ, డాక్టర్ కృష్ణానంద స్వామి, బసెట్టి క్రిష్టయ్య పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ ముఠా పట్టుబడిందన్న వార్త ఫేక్.!

**ఏఐతో సృష్టించిన తప్పుడు ప్రచారమని కదిరి టౌన్ పోలీసులు స్పష్టం**

**సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై విచారణ.. చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక**

**కదిరి,జూలై13.అక్షర టైమ్స్:-** కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ కరెన్సీ ముఠాను పట్టుకున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్త పూర్తిగా అవాస్తవమని కదిరి టౌన్ పోలీసులు స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం నుంచి పలు వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా గ్రూపుల్లో ఈ వార్త విస్తృతంగా ప్రచారంలోకి రావడంతో పోలీసులు వెంటనే స్పందించారు. ఈ మేరకు కదిరి టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో.. కదిరి టౌన్ పోలీసులు నకిలీ కరెన్సీ ముఠాను పట్టుకున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఇప్పటివరకు అలాంటి ఘటన ఏదీ చోటుచేసుకోలేదని, ప్రచారంలో ఉన్న సమాచారం పూర్తిగా తప్పుడు వార్తేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఆ వార్తను కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారంగా రూపొందించి ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ప్రజలు ఇలాంటి నిర్ధారణ లేని వార్తలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు. అలాగే ఈ తప్పుడు ప్రచారానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు విచారణ కొనసాగుతోందని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కదిరి టౌన్ పోలీసులు హెచ్చరించారు. అధికారిక సమాచారం కోసం పోలీసు శాఖ విడుదల చేసే ప్రకటనలనే విశ్వసించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాల నిర్వహణ

**విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: పీఎస్‌ఎఫ్**



**ఉరవకొండ,జూలై13.అక్షర టైమ్స్:-** ఉరవకొండ పట్టణంలోని జ్యోతి ప్రైవేట్ పాఠశాలలో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (PSFI) నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్లలో పాఠశాలను నిర్వహిస్తున్నారని, తరగతి గదుల్లో ఎండ, వర్షం, అధిక వేడి కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పాఠశాలకు వెళ్లే రహదారి కూడా అధ్వాన్నంగా ఉండటంతో విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పీఎస్‌ఎఫ్ఐ నాయకులు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పట్టించుకోకుండా యాజమాన్యం వ్యవహరిస్తున్నా, విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని పీఎస్‌ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. హిరణ్య, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.